సీపీఐ 98వ వార్షికోత్సవ చరిత్ర చాటి చెప్పండి

- డిసెంబర్ 26న జెండా ఆవిష్కరణ చేయండి - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సనపల నర్శింహులు

విశాలాంధ్ర - నరసన్నపేట : దేశ స్వాతంత్ర్యం కోసం, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం, కార్మిక, కర్షకుల హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ అని, దాని చరిత్రను ప్రజలకు చాటి చెప్పాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సనపల నర్శింహులు అన్నారు. బుధవారం ఆయన పోలాకిలో విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ 98ఏళ్ళ చరిత్రలో ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. దున్నేవాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిందన్నారు. నిరంతరం అన్నివర్గాల ప్రజల సమస్యలపైన పోరాటాల చరిత్ర గత సిపిఐ 98వ వార్షికోత్సం సంధర్భంగా ఈనెల 26వ తేదీన ప్రతీ పార్టీ సభ్యుడు ఇంటిపైన, అలాగే గ్రామ, వార్డు శాఖల్లోనూ, మండల కేంద్రంలోనూ అరుణ పతాకం ఎగురవేయాలని కోరారు.

క్రీడల్లో కూడా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

రాష్ట్ర మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-మందస : విద్యార్థులు ఒక్క చదువుల్లోనే కాదు .. క్రీడల్లో దృష్టి పెడితే మంచి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్ -17 సాఫ్ట్ బాల్ పోటీలను క్రీడాజ్యోతి ప్రజ్వలన క్రీడలను ప్రారంభించారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారుల నుంచి క్రీడాభివందనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ఎనలేని కృషి చేస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించి ఉజ్వల భవిష్యత్ పొందాలని అన్నారు. అనంతరం సి.ఎం. జగన్మోహనరెడ్డి జన్మదిన సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్ లను అందజేశారు. పాఠశాల క్రీడల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో 26 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.భాస్కరరావు, జిల్లా పాఠశాల క్రీడా ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.వి.రమణ, ఎంపిపి దానయ్య, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, వైస్ ఎంపిపిలు సీర ప్రసాద్, కె.ఆదినారా యణ, పిఎసిఎస్ చైర్మన్ అగ్గున్న సూర్యరావు, తహశీల్దార్ బి.పాపారావు, ఎంపిడివో తిరుమల రావు, ఎంఇవో లక్ష్మణరావు, సర్పంచ్ సి.హెచ్. ఎల్లమ్మ లక్ష్మణరావు, ఎంపిటిసి కంచి బెహరా, జగదీష్, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, కార్తికేశ్వరరావులు పాల్గొన్నారు.

మంచినీటి కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-పలాస : జిల్లాలో రక్షిత మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించాలని మంచినీటి కార్మిక సంఘం (ఏఐటీయుసి) గౌరవాధ్యక్షులు చాపర వెంకటరమణ అన్నారు. బుధవారం ఎఐటీయుసి ఆధ్వర్యంలో కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు రెండు సంవత్సరాలుగా జీతాలు లేక కుటుంబాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు తెలియజేసినా స్పందించకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. మంచినీటి పథకం కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కనీసం వేతనం 28వేల రూపాయలు చెల్లించాలని, బకాయి పడ్డ రెండు సంవత్సరాల వేతనాలు వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని, లేని పక్షంలో సమ్మె నోటీసులిచ్చి జిల్లా వ్యాప్తంగా మంచినీటి ప్రాజెక్టులు బంద్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మంచినీటి రక్షిత ప్రాజెక్టు సంఘం అధ్యక్షులు కె.నీలచలం, కార్యదర్శి ఎం.వైకుంఠరావు, కిశోర్, పాపారావు, తులసి, కృష్ణ, మిన్నిలు పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను డి.ఈకు అందజేశారు.

జనసేన నాయకులు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని శ్రీహరి పురం గ్రామానికి చెందిన జన్ని రఘుముని కొబ్బరి చెట్లు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డాడు. ఈక్రమంలో అనారోగ్యం పాల య్యాడు. విషయాన్ని తెలుసుకున్న ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన నాయకులు లోల్ల రాజేష్, లోల్ల రాజేష్ సేవాదళ్ ఆధ్వర్యంలో నెలరోజులకు సరిపడే నిత్యవసర సరుకులను రఘుమునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కదంబాల ప్రశాంత్, పండి పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

యువజన సేవా సంఘం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : నరసన్నపేట బొద్దవలస వీధికి చెందిన తోట జయలక్ష్మి కూతురు హిమరాజేశ్వరికి హార్ట్ ప్రాబ్లెమ్ రావటంతో, సంతబొమ్మాళి గ్రామానికి చెందిన యువజన సేవా సంఘం ప్రతినిది అట్టాడ సాయి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీకాకుళం కిమ్స్‌లో జాయిన్ చేయగా ఫలితం లేకపోవడంతో, పాపని వెంటనే వైజాగ్‌లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఆరోగ్యశ్రీ వర్తించదు అని,. పాప ఆపరేషన్‌కి నాలుగు లక్షల వరకు ఖర్చు వుతుందని చెప్పారు. తల్లి ఒక్కరే పాపని చూసుకోవడంతో ఎంచెయ్యాలో తెలిని పరిస్థితిలో, సంతబొమ్మాళి యువత ప్రతినిధి అట్టాడ సాయికుమార్ తన స్నేహితుల సాయంతో, హాస్పిటల్ ఖర్చు నిమ్మితం విశాఖపట్నం వెళ్లి, 10000 రూపాయలు, పాప తల్లికి అందించారు, కార్యక్రమంలో బాలు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరి దారి వారిదే..

- జగనన్న జన్మదిన వేడుకల్లో గ్రూపుల గోల
- కార్యకర్తల్లో గందరగోళం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల వేల ఆ పార్టీలో ఉన్న గ్రూపుల గోల బయట పడింది. పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులుగా చలామణి అవుతున్న సువ్వారి గాంధీ, చింతాడ రవికుమార్, కోట గోవిందరావు బ్రదర్స్, స్పీకర్ తమ్మినేని ని కాదని ఎవరి దారిన వారు వేడుకలు బుధవారం నిర్వహించారు. పొందూరు మండ లానికి చెందిన సువ్వారి గాంధీ పట్టణంలో తన శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. చింతాడ రవికుమార్ ప్రజా సేవా కార్యాలయం వద్ద తమ శ్రేణులతో కలిసి సైకిత సెల్ఫీస్తో జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక కోట గోవిందరావు బ్రదర్స్ కూడా తమదైన శైలిలో వేడుకలు నిర్వహించారు. ఇక స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో కూడా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. రంగవల్లి పోటీలు నిర్వహించటం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయటం, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం తదితర కార్యక్రమాలను తనయుడు తమ్మినేని చిరంజీవి వెంకట్ నాగ్ నాయకత్వంలో ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు. మొత్తంగా నాలుగు శిబిరాల్లోనూ ముందుగా కేక్ కట్ చేసి పరస్పరం అభిమాను లకు తినిపించుకున్నారు. ఒకరిని ఒకరు పట్టించు కోకుండా ఎవరికివారుగా నాలుగు శిబిరాలుగా వేడుకలు జరపడంతో కార్యకర్తల్లో అయోమయ స్థితి నెలకొంది. ఇదేం ఖర్మరా బాబు ఏ శిబిరంలోకి వెళ్తే ఎవరికి కోపం వస్తుందో అంటూ పలువురు అభిమానులు వేడుకలకు దూరంగా ఉన్నారు. ఏదిఏమైనా జగనన్న పుట్టినరోజు వైఎస్సార్సీపీలో నెలకొన్న గ్రూపు తగాదాలు బహిరంగంగానే బయటపడటంతో పట్టణంలో చర్చనీయాం శం అయింది. ఇదేతీరు కొనసాగితే రానున్న ఎన్నికల్లో పార్టీకి తీవ్రనష్టం తప్పదని నిజమైన వైఎస్ఆర్ అభిమానులు, శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. స్పీకర్ వైఖరివల్లే ఇలా గ్రూపులు పెరిగే అని విమర్శిస్తున్నారు. ఇక్కడ నెలకొన్న స్థితిపై ఇకనైనా గ్రూపుల కట్టడికి పార్టీ అగ్ర నాయకత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని అభిమానులు కోరుతున్నారు. లేకుంటే పార్టీకి తీరని దెబ్బ తప్పదని పార్టీ శ్రేణులే చెబు తున్నాయి. వర్గాలను కట్టడి చేసి పార్టీపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని ఎన్నికల్లో ఉపయోగపడే విధంగా అధిష్టానం చర్యలు తీసుకోవాలని సర్వత్ర కోరుతున్నారు.

కోర్టులో ఉద్యోగాల భర్తీకి ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 733 మంది హాజరు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : జిల్లాలో వివిధ కోర్టులో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రెండు కేంద్రాల్లో ఆన్లైన్ విధానంలో పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మూడు షిఫ్టుల్లో ఉదయం తొమ్మిది నుంచి పదిన్నర గంటలు 12:30 నుంచి 2:00 సాయంత్రం 4 నుంచి 5:30 గంటల వరకు ఈపరీక్షలు నిర్వహించారు. టిసిఎస్ కంపెనీ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ పరీక్షలు వచ్చేనెల రెండవ తేదీ వరకు జరగనున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా న్యాయాధికారులు వెల్లడించారు. తొలిరోజు పరీక్ష కేంద్రాలను జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, అడిషనల్ జిల్లా జడ్జి జి చక్రపాణి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్ఎస్ నాయుడులు పరిశీలించారు. నిర్దేశించిన సమయం కంటే గంట ముందు పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను అనుమతించారు. ప్రతి అభ్యర్థి ఫోటో, గుర్తింపు కార్డు హాల్‌టికెట్‌ను పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు. శ్రీశివాని ఇంజనీ రింగ్ కళాశాల (చిలకపాలెం)లో మూడు షిఫ్టుల్లో కలిపి మొత్తం 540 మందికి 484 మంది అభ్యర్థులు హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో 300 మందికి 249 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 840 మందికి 733 మంది హాజరయ్యారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆమదాలవలస: సామాజిక విప్లవంతో అఖిలాంధ్ర ప్రజా నీకం మనస్సులు గెలిచిన ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలవాలని, చిరంజీవిగా వర్ధిల్లాలని ఏపీ శాసన సభాపతి తమ్మినేని ఆకాంక్షించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైసిపి నాలుగు మండలాలు, మున్సిపాలిటీ కేడర్, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్ సమక్షంలో స్పీకర్ తమ్మినేనితో కేక్ కట్ చేయించారు. ముందుగా తాహశీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. సీఎం జగన్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జగనన్న జన్మ దినోత్సవ సందర్భంగా మూడు రోజులపాటు మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ముగ్గులు, పాటలు, మ్యూజికల్ చైర్ క్రీడా పోటీలు నిర్వహించగా. మహిళలు ఉల్లాసంగా, పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఆముదాలవలస మున్సిపాలిటీ 13వ వార్డు పరిధిలో కరకవలస శోభావతి అనే మహిళ మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి, స్పీకర్ తమ్మినేని ద్వారా అభ్యర్థించారు. స్పీకర్ తమ్మినేని కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.1.70 లక్షలు విడుదలయ్యాయి. వీటిని చెక్ రూపంలో స్పీకర్ తమ్మినేని సీతారాం. లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గంలోగల మండల కేంద్రాల్లో, పలు గ్రామాల్లో పార్టీ నేతలు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో డిఎఫ్ఓ నిషా కుమారి, ఎఫ్ఆర్ఓ జగదీష్, డిఆర్ఓ జగదీష్, మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, తహసిల్దార్ గణపతి, జిల్లా విద్యా, మీడియా అధికారి పైడి వెంకట రమణ, నాలుగు మండలాలు, మున్సిపాలిటీ సంబంధించిన వైసీపీ క్యాడర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో : మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు ఆధ్వర్యంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ అవరణలో మహిళలతో కలిసి జగన్ చిత్రపటా నికి క్షీరాభిషేకం నిర్వహించి కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుప్రతిలో రోగులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, సింగుపురం వినోద్, మెండ ఆదినారాయణ, నంబాళ రాజశేఖర్, హనుమంతు గోవింద్, నేతింటి సింహాచలం, చల్ల రాము, మెట్ట సింహాచలం, పిట్ట శ్రీనివాస్, కోతి చిన్నరావు, పేడాడ వెంకటరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఈకార్యక్రమాలకు హజ్జరైన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎంపీపీ అల్పాహారం ఏర్పాటు చేశారు.

సరుబుజ్జిలిలో : మండల కేంద్రం వద్ద ఎంపీపీ ప్రతినిధి కే.వి.జి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ప్రతీ కార్యకర్త ఒక మొక్క నాటాలని తద్వారా మన ఆయురార్ధం పెంచుకో వచ్చనే సందేశాన్ని ప్రజలకి, కార్యకర్తలకు తెలియ చేసారు. కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు బొడ్డేపెల్లి హరి, రాజేష్, కిశోరె, మని, నాయుడు చురుకుగా పాల్గొని ప్రజలకు కావలిసిన భోజన సౌకర్యాలు ఏర్పాట్లు చూసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పెంచ్‌లు, కార్యకర్తలు, ఎంపీడీఓ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం ప్రతి సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు వారి సచివాలయాల్లో సీఎం పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.

కొత్తూరులో : ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం స్థానికంగా అన్న సమారాధన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించి సుమారు రెండు వేలమందికి బోజనాలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ గోగుల మాధవి ప్రాతినిది గోగుల వరప్రసాద్ నాయుడు, సర్పంచ్ పడాల కృష్ణవేణి ప్రాతినిది పడాల లక్ష్మణ్‌రావు, వైసీపీ నాయుకులు గండివలస ఆనంద్‌రావు, పిన్నింటి రామారావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ శ్రేణులు కొత్తూరులో నిర్వ హించిన జగనన్న పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అంతకు ముందు పెద్దలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పడాల కృష్ణవేణి, ఎఎంసి చైర్మన్ గోగుల మాధవి.. పిఏసీఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ, ఎంపీటీసీ గండివలస రత్నకుమారి, వైసిపి నాటుకులు గోగుల వర ప్రసాద్ నాయుడు, పడాల లక్షణరావు, గండివలస ఆనంద్, పిన్నింటి రామారావు నాయుడు పలువురు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

పలాసలో : పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే 10వ వార్డులో కౌన్సిలర్ గీత రవిరమేష్ ఆధ్వర్యంలో కొత్తపారసాంబ, శివాలయం వీధిలో జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. అలాగే పలాస ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్ ఆధ్వర్యంలో సి.ఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బుజ్జి, భవానీశంకర్, హరిప్రసాద్, శిష్ఠు, గోపి, చిత్తరెడ్డి శ్రీనివాసరావు, హనుమంతు కృష్ణ, రొక్కం శ్రీను, మెప్మా సిబ్బంది కమలమ్మ, సునీత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గౌరి త్యాడి, వైద్యులు మేఘన, డాక్టర్ కూర్మారావు, డాక్టర్ గీతారాణి, డాక్టర్ మౌనికలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : మండలంలో వజ్రపుకొత్తూరు, చినవంక, దోకులపాడు, బైపల్లి, ఒంకులూరు, గరుడభద్ర పంచాయతీల్లో సి.ఎం జగన్మో హనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంపిపి నీల వేణి ఉదయ్‌కుమార్, గురయ్య నాయుడు, స్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు, డొక ఉషారాణి, దువ్వాడ విజయలక్ష్మీ, హేంబాబుచౌదరి, జోగి అప్పారావులు పాల్గొన్నారు.

పలాసలో : రక్తదానం మహా దానమని మాజీ ఎం.పి డాక్టర్ కణితి విశ్వనాథం అన్నారు. బుధవారం సూర్యతేజ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ అంబేద్కర్ యూనివర్శిటీ పాలకమండలి సభ్యులు దానేటి పద్మజీ కామేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సహకారంతో సూర్యతేజ కళాశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 50మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.అప్పారావు, కార్యదర్శి మాధవరావు, ఎండు దొర, రోణంకి హేమాచలం, వజ్జ మురళీరామ్, కె.చిరంజీవిలు పాల్గొన్నారు.

కవిటిలో : మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ చేతుల మీదుగా పూలమాలలువేసి ఘనంగా నివాళులులర్పించారు. అనంతరం చింతామణి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కేక్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజయ, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్, ఏపీజీబీసీ చైర్మన్ నర్తు రామారావు, సిడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్ మండల వైసిపి నాయకులు కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమం పిరియ విజయమ్మ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ శేఖర్, వై ఎస్ రమణ, ఎన్ని అశోక్, దువ్వు కృష్ణ రెడ్డి, ఎలమంచి నీలయ్య, కాయ భీమసేన్, బద్రి ప్రకాష్, బద్దాయి మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బైజూస్ ట్యాబ్లు పంపిణీ... మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బైజూస్ ట్యాబ్‌లను ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీసీ చైర్మన్ నర్తు రామారావు, సీడప్ చైర్మన్ సాడి శ్యాం పసాద్ రెడ్డి, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన 151మంది 'వైసిపి' కార్యకర్తలు

నరసన్నపేటలో : జిల్లా వైసిపి అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ కేక్ కట్ చేశారు. అనంతరం సుమారు 151మంది వైసిపి కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈసందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జవాబుదారీతనంతో పరిపాలన సాగించి, అన్నివర్గాలకు పలు సంక్షేమ పథకాలందిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు ఆశీస్సులు అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, డిసిసిబి చైర్మన్, కరిమి రాజేశ్వరరావు, వైసిపి ప్రతినిధులు పాగోటి ప్రభాకరరావు, వాన గోపి, ముద్దాడ బైరాగినాయుడు, చింతు రామారావు, పుట్టా ఆదిలక్ష్మి, కణితి కృష్ణారావు, కనపల శేఖర్‌రావు, పంగ బావాజీనాయుడు, చీపురు కృష్ణమూర్తి, బెహరా అప్పన్న, సురంగి నర్సింగరావు, పతివాడ గిరీశ్వరరావు, సవర శైలజ, పొట్నూరు సాయి ప్రసాద్, సదాశివుని కృష్ణ, దండి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సారవకోట/నరసన్నపేటలో : ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి తన తర్వాత స్థానమైన ఉప ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు అప్పగించారని, ఇది నా జీవితంలో మరిచిపోలేనని, తమ కుటుంబం తుదిశ్వాశ ఉన్నంత వరకూ జగన్మోహన్‌రెడ్డితోనే పనిచేస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం ఆయన సారవకోట మండలం బుడితి గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణదాస్, డిసిసిబి చైర్మన్, కరిమి రాజేశ్వరరావు, జెడ్పీటిసి, వరుదు నాగేశ్వరమ్మ, వైసిపి ప్రతినిధులు, వాన గోపి, ముద్దాడ బైరాగినాయుడు, నక్క తులసీదాస్, కొండాల దేవేంద్ర, తేజ మాస్టర్, యాళ్ళ శ్యామసుందర్‌రావు, పల్లి కృష్ణారావు, కోరుకొండ తదితరులు వున్నారు.

మెళియాపుట్టిలో : మండల కేంద్రంలో వైసిపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలిలో కేకును కట్ చేసి స్వీట్లను మండల నాయ కులకు, కార్యకర్తలకు ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోనున్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే తో పాటుగా ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్ జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ పల్లి యోగి, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో భాగంగా చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి, ప్రజా సేవలో తనదైన శైలిలో దూసుకుపోతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, జెడ్పిటిసి పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయుకులు (గోవిందరావు) అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినోత్సం సందర్భంగా, ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో జన్మదినోత్సం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, లక్కివలస సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి, మేఘవరం సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, వలంటీర్ కేశవరెడ్డి రక్తదానం చేశారు. అలాగే భోజనాలు సమయంలో సహాయం చేయాలనే దృక్పథంతో జెడ్పిటిసి పాల వసంతరెడ్డి అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా కార్యదర్శి మోడీ భాస్కరరెడ్డి, వైస్ ఎంపీపీ లు, పొందల తులసమ్మ రామకృష్ణ, నక్క చింతామణి భీమారావు, మండల వైకాపా పార్టీ కన్వీనర్ కోత సతీష్, మేఘవరం, లక్కివలస, ఎంపీటీసీలు సూరాడ రాజారావు, చింతల రాజులు, సర్పంచ్‌లు, బుడ్డ మోహన్ రెడ్డి, జోగి రాములమ్మ, పిలక బృందా రవికుమార్ రెడ్డి, రెయ్యి రామిరెడ్డి, నారాయణరావు, మార్పు నాగభూషణరావు కళింగపట్నం లక్ష్మీ అప్పా రావు, గోరుసు సవరయ్య, ఎన్ని మన్మదరావు, ఎంపిడిఓ జి.ఉమాసుందరి, తహసీల్దార్ చాలమయ్య, వైకాపా నాయ కులు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేటలో : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు మెట్టూరు బిట్3 ఇరపాదు వృద్ధాశ్రమంలో రాష్ట్ర తూర్పుకాపు చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్దులకు పండ్లు, మిఠాయిలు పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ అభిమానులు,గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.

మండంలోని ఎల్ఎన్‌పేట జంక్షన్ కూడలి నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి సీఎం జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి, పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మరింత జనరంజక పాలన అందించే శక్తి సామర్థ్యాలు కలిగేలా ఆ భగవంతుడుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కిలారి వెంకటరమణ, గేదెల శ్రీనివాసరావు, లీలాద్రి, బి.ఆనంద్,బాలి మనోజ్, కాగితాపల్లి అర్జునరావు, జి.విశ్వేశ్వరరావు, ముద్దాడ రఘుపతి, కళ్యాణ దాలెప్పడు, ముద్దాడ పకీరు, బుక్క చంద్రరరావు, సైలాడ శ్రీనువాసరావు, కళ్యాణ చెంచులక్ష్మి, మెండ శ్రీనివాసరావు, కోటిపల్లి జగన్నాధం, పనుకు చిన్నారావు, శ్రీనువాసరావు తధితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో : జె.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ముఖ్య మంత్రి 50వ పుట్టిన రోజు వేడుకలను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌లను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. అనంతరం ఆటల పోటీలలో విజేతలుగా నిలిచినవారికి కిరణ్‌కుమార్ చేతులమీదుగా బహుమతలను అంద జేశారు. మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, 119 యూనిట్లు సేకరించారు. రక్తదానం చేస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

8వ తరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

కొత్తూరులో : కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గతంలో ప్రకటించిన విధంగా ల్యాప్‌టాప్‌లను అందజేశారు. విద్యకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఈసందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కామక ప్రభావతి, సర్పంచ్ పడాల కృష్ణవేణి, ఎంపీటీసీ గండివలస రత్నకుమారి, హైస్కూల్ కమిటీ చైర్మన్ వడం శ్రీనివాస్ పిఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైసీపీ జిల్లా కమిటీ కార్యదర్శి బూర్లే శ్రీనివాస్‌రావు, గండివలస ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను మంత్రి ధర్మాన శంకుస్థాపన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: వాకలవలస గ్రామంలో 8.90 లక్షల రూపాయలతో రామ మందిరం నుంచి మెయిన్ రోడ్ వరకు సుమారు 228 మీటర్ల మేరకు నిర్మించనున్న డ్రైనేజీ పనులకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు శంకుస్థాపన చేశారు. లంకాంలో ఐదు లక్షల రూపాయలతో 140 మీటర్ల డ్రైనేజీ పనులకు, సింహద్వారం నిర్మాణ పనులకు మంత్రి ధర్మాన శ్రీకారం దిద్దారు. నిర్దేశిత పనులను గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా విడుదలయిన నిధులతో చేపట్టనున్నా మని మంత్రి ధర్మాన తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించి,త్వరిత గతిన వీటిని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.వెంకటరావు, మండల నాయ కులు అంబటి శ్రీనివాసరావు, చిట్టీ జనార్ధన రావు, వైస్ ఎంపీపీ బొబ్బాది చంద్రమౌళి, ఎంపీడీవో రఘు, ఈవోపీఆర్డీ సూర్య నారాయణ, మాజీ ఎఎంసి చైర్మన్ బోర చిన్నం నాయుడు, సర్పంచ్‌లు చిట్టి లలితారవికుమార్, బగాది మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం అంట్లవరం గ్రామంలో,ఇటీవల మృతి చెందిన ముద్దాడ. శ్రీధర్ కుటుంబానికి, వైఎస్ఆర్ భీమా తక్షణ సాయం 10000 రూపాయలు సంతబొమ్మాళి పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, ఎంపీటీసీ ప్రతినిది సిమ్మ. సోమేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్ లు పాల్గొన్నారు.

రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో చిలకపాలెం పిఈటి ప్రతిభ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఈనెల 16 ,17 తేదీల్లో జరిగిన 41వ స్టేట్ మాస్టర్స్ అథెలిటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో చిలకపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పిఈటి కోలక చిన్నమ్మడు 40 ఏళ్లకు పైబడిన వయసు కేటగిరీలో మూడు బంగారు, రెండు రజిత పథకాలను సాధించారు.

షార్ట్ పుట్‌లో ఒకటి రిలే పరుగు పందెంలో రెండు బంగారు పథకాలు హేమర్ త్రో 100 మీటర్ల పరుగులు రజిత పథకాలను దక్కించుకున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన పిఈటి చిన్నమ్మడును పాఠశాల హెచ్ఎం వి సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు అభినందించారు.

డీపీఆర్ఓ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు పుట్టుక గూర్చి జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి. రమణ వివరించారు. బుధవారం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాలమాన్ సింగ్, డివిజనల్ పౌర సంబంధాల అధికారి నత్తల రాజు, ఎవి సూపర్ వైజర్ జి.వి.రవి కుమార్, ఎపిఆర్ఓ ఆర్. రమణ మూర్తి, ఎఇఇ లు కె. పుణ్యవతి, ఎం. అప్పల నాయుడు, ఫొటో గ్రాఫర్ కిల్లాడ రాజు, సీనియర్ అసిస్టెంట్లు పి. మురళీధరరావు, కేశ్వరమ్మ, టైపిస్ట్ ఎస్. దాలమ్మ, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాసరావు, డ్రైవర్ రామరత్నం, వీడియో గ్రాఫర్ ఉమామహేశ్వరరావు, నారాయుడు, శిమ్మమ్మ, భూదేవి, రాంభాయ్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంతోనే విద్యాభివృద్ధి

ఎంపీపీ డొక్కరి దానయ్య

విశాలాంధ్ర-మందస : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో విద్యాభివృద్ధి చెందుతుందని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్ జన్మదినం సందర్భంగా హరిపురం జెడ్పిహెచ్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ల్యాబ్‌ట్యాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహనరెడ్డి విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇవో లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు తారకేశ్వరరావు, సర్పంచ్ జె.పురుషోత్తం, ఎంపిటిసి ఎ.అప్పన్న, డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ వానరాసి కళ గోవింద్, ఎస్ఎంసి వైస్‌చైర్మన్ జి.మురళీ, గొలుసు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

24న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చర్ల : విశాఖపట్నం జిల్లా శరభన్నపాలెంలో ఈనెల 26 నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 19 బాలబాలికులకు పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎంపిక ఈనెల 23న దుప్పలవలస డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాల ఆవరణలో జరుగుతుందని ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఎన్ రామన్న తెలిపారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుతూ, ఆధార్ జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్లు, పదో తరగతి మార్కులు మెమోను తీసుకురావాలని కోరారు.

ఘనంగా 'శ్రీనివాస రామానుజన్' జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని సత్యవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, నరసన్నపేట శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో బుధవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గణిత శాస్త్రవేత్త, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించి, విద్యార్థులందరూ మేథ్స్‌డే అని తెలిసేలా కూర్చొనటం అందరినీ ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో సత్యవరం గణిత ఉపాధ్యాయులు, బి.కేశవరావు, బి.సునీత, శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ కరస్పాండెంట్, వెలమల భాస్కరరావు, డైరెక్టర్లు, బోర రామారావు, పీస లక్ష్మీ, తర్రా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమం



విశాలాంధ్ర-సంతబొమ్మాళి : వైకాపా ప్రభుత్వం విధానాలు పై, సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జీరు బీమారావు,రెడ్డి అప్పన్న, మెండ త్రినాథ్ రావు, కర్రీ బాలకృష్ణ, మోడీ రామచంద్రరావు,ఆరంగి వసంతారావు, సవ్వాన ప్రసాద్ రావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మోసపోయావా వినియోగదారుడా... అయితే టోల్ ఫ్రీ 1967

విశాలాంధ్ర - హిరమండలం : వినియోగదారులు వస్తువులు కొనుగోలుచేసే టప్పుడు వ్యాపారులు మోసం చేసినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1967, 18004250062కు ఫిర్యాదు చేయాలని వినియోగదారుల సంఘ మండల అధ్యక్షులు అందవ రం వెంకట్ సురేష్ అన్నారు. బుధవారం హిరమండలం పెద్ద కోరాడ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏ వస్తువులు కొనుగోలు చేసిన ధర, కాలపరిమితి చూసుకోవాలని, ఏ వస్తువులు కొన్నాబిల్లు అడగాలని సూచించారు. సంఘ కార్యదర్శి గొర్లె సురేష్, సభ్యులు టి తావుడు, పాయల శంకర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో కానరాని సంక్రాంతి హరిదాసు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : సంక్రాంతి నెల పట్టే సరికి వేకువ జామునే గ్రామాల్లో హరిలో రంగ హరి అంటూ హరినామస్మరణ చేస్తూ చిరతల సవ్వడితో కనిపించే సంక్రాంతి హరిదాసు కోటబొమ్మాళి మండలంలోని ఏ గ్రామాల్లో నేటికీ కానరావటంలేదు. అలవాటుపడిన పిల్లలు ధనుర్మాసం వచ్చే సరికి హరిదాసు వస్తాడని, హరిదాసుకు స్వయంపాకం ఇవ్వాలని, ఉదయాన్నే అరుగులపై కూర్చొని ఎదురు చూసే చిన్నారులకు హరిదాసు కానరాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. దశాబ్ద కాలం వెనక్కి వెళితే సంక్రాంతి హరిదాసు సందడి చేస్తూ తెల్లవారే సరికి చిరతలు కాలి గజ్జెల సవ్వడితో కనిపించే హరిదాసులు ప్రస్తుత కాలంలో తగ్గుముఖం పట్టారని కొందరు పేర్కొంటున్నారు. హరిదాసుల సందడి తగ్గడానికి కొంతమంది అనేక కారణాలను వ్యక్తం చేస్తున్నారు. గతం నుంచి సంక్రాంతి నెల పట్టే సమయానికి వచ్చే హరిదాసులు వయస్సు మీరడంతో ఓపిక తగ్గడం, దానికితోడు కొందరు పరమపధించడం ఇలా వివిధ కారణాలతో వారి రాక తగ్గినట్లుగా చెబుతున్నారు. అయితే, వారి కుటుంబంలోని వారు ఈ సంక్రాంతి హరిదాసుల వృత్తిని స్వీకరించకపోవడం వల్ల ఈ హరిదాసుల సందడి కానరాకపోవడానికి మరికొంత కారణంగా చెబుతున్నారు. ప్రస్తుత ఎలక్ట్రానిక్ యుగంలో వారి కుటుంబాల్లోని పిల్లలు చదువుకోవడం, ఉద్యోగాలు, వ్యాపారాలు చేయడం వంటి కారణాలతో హరిదాసులు వృత్తిపై అంతగా ఆసక్తి కనబర్చకపోవడం కూడా ఒక కారణంగా పేర్కొంటున్నారు. కారణాలు ఏమిటన్నది స్పష్టంగా తెలియదు గాని మొత్తమ్మీద సంక్రాంతి హరిదాసుల సందడి తగ్గిందని, నెల పట్టినప్పటికీ హరిదాసుల సందడి కానరావడం లేదని చెబుతున్నారు. సమయం ముందుకెళ్ళే కొద్ది సంక్రాంతి హరిదాసుల జాడ కనిపించినప్పటికీ వారు ప్రతీ రోజూ నాలుగైదు గ్రామాలు తిరగడం వల్ల ఒకే గ్రామంలో తిరగలేని పరిస్థితి. దీంతో సంక్రాంతి హరిదాసులు తగ్గుముఖం పట్టారని చెప్పక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే రేపటి తరం పిల్లలకు సంక్రాంతి హరిదాసులను చూపిద్దామన్నా వారు కనిపించకపోవడంతో పుస్తకాల్లోని ఫొటోలను చూపించే పరిస్థితి ఏర్పడినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రజలు సంక్రాంతి హరిదాసులను ఆహ్వానించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా వారిని ఆదరించవలసిన అవసరం మరింత ఉందని గ్రహించాలి.

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పైల శంకరరావు

అభినందించిన అధికారులు, ఎన్జీఓ నేతలు

విశాలాంధ్ర-శ్రీకకుళం : నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక విజయవాడలో ఆదివారం జరిగింది. ఇందులో జిల్లాకి చెందిన జలవనరుల శాఖలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా పనిచేస్తున్న పైల శంకర్రావు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఆయనను శ్రీకాకుళం వంశధార ఎస్. ఈ. డోల తిరుమలరావు, రెగ్యులర్ ఎస్. ఈ. పొన్నాడ సుధాకర్‌ను మర్యాద పూర్వకంగా కలవగా అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతు సాయిరాం, చల్లా శ్రీనివాసరావు, సంఘ నేతలు రాయి వేణుగోపాల్, బడగల పూర్ణచంద్రరావు, కంఠ జయరావు, టౌన్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బొత్స శ్రీనివాసరావు,బి. నవీన్, డి.రాజ్‌కుమార్, ఆర్. గోవింద్ పట్నాయక్, జె. వేణుగోపాల్ తదితరులు అభినందించారు.

ఐతమ్ క్యాంపస్ డ్రైవ్లో 29 మంది ఎంపిక

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎల్-క్యూబ్ సంస్థ రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రాంగణ ఉద్యోగ ఎంపికలో 2022-2023 విద్యాసంవత్సరంలో బిటెక్, ఎంబిఎ కోర్సులు పూర్తిచేసిన 29 మంది ఐతమ్ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 29 మందిలో 5గురు సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా, 24 మంది బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్లుగా ఎంపిక కాగా వీరికి వార్షిక వేతనంగా రూ. 3 నుండి 4 లక్షలు చెల్లించుటకు ఎల్-క్యూబ్ కంపెనీ అంగీకరించిందని డైరెక్టర్ వివరించారు. పూనే, చెన్నైలలో వీరు విధులు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వృత్తిని దైవంగా భావించి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు అభినందిస్తూ సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ ఫినిషింగ్ స్కూల్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్ సంతోష్ కుమార్‌తోపాటు హెచ్ఐడిలు విద్యార్థులకు ప్రశంశించారు.

జిల్లాస్థాయి గణిత ప్రతిభ పోటీల్లో ఒడియా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కవిటి : జిల్లా కేంద్రంలో సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలలో కవిటి మండలం సహాలాలపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒడియా విద్యార్థులు జిల్లా స్థాయిలో చక్కని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో పాల్గొని ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిశ్చంద్ర పాఢీ, ఉపాధ్యాయ సిబ్బంది, గణిత ఉపాధ్యాయుడు రుక్కు ప్రధాన్ కు అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని చక్కని ప్రతిభ కనవరచిన 10వ తరగతి పి.పుష్ప (ద్వితీయ స్థానం) 9వ తరగతి విద్యార్థి వై.పద్మనాభం (ద్వితీయ స్థానం)కే జ్యోతి (తృతీయ స్థానం) పొందిన పిల్లలకు జిల్లా విద్యాశాఖ అధికారిణి జి.పగడాలమ్మ చేతులమీదుగా మొమెంటో, ప్రశంస పత్రంతో పాటు ద్వితీయ స్థానంలో నిలిచిన పిల్లలకు 2 వేల రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. 4, 5వ స్థానం పొందిన ఎస్.ఇందు, పి.గీతాంజలి, ఇ.రేష్మ కి కన్సొలేటడ్ బహుమతులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిశ్చంద్ర పాఢి, గణిత ఉపాధ్యాయుడు రుక్కు ప్రధాన్, ప్రమోద్ కుమార్ పాఢి, బృందవన్ దొలై, ప్రసన్న లిమ్మాయి, త్రిలోచన పొల్లాయి, జి హేమలత, లతకుమారి, పద్మాలత, జ్యోతి కుమారి, సుదర్శన తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో మాటా మంతి



విశాలాంధ్ర-ఆమదాలవలస : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 15వ వార్డులో మహిళలతో మాట మంతి మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతాసాగర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత, అధ్యక్షులు సునీత ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి మహిళల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పిలి చిన్నమ్మి కి టిడ్కో ఇల్లు మంజూరు చేస్తే ప్రస్తుతం క్యాన్సిల్ చేశారని ఆమె వారి ముందు వాపోయింది. ఉన్నతాధికారులకు నివేదించి ఏ రూపున తొలగించారు వివరణ కోరుతామని ఆమెకు తెలిపారు. జగనన్న విద్యా దేవన పథకంలో రెండు సెమిస్టర్ నుంచి విద్యార్థులకు వసతి దీవెన అందకపోవటంతో కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని పై చదువులకు ఆటంకం కలుగుతున్నందున తాము అప్పు చేసి వారికి చెల్లించవలసిన ఫీజులు చెల్లించామని తెలుగుదేశం నాయకుల వద్ద విన్నవించారు. ప్రభుత్వ విధానంపై తమ్మినేని విద్యాసాగర్ మాట్లాడుతూ జగనన్న పాలనలో అరాచకం, అన్యక్రాంతాలు జరుగుతున్నాయని వాటిని నిలువరించేందుకు తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పీవీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు జరిగేలా చూడండి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : తమ పండించిన ధాన్యాన్ని వేరువేరు ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లులకు తీసుకొని వెళ్లడం వల్ల దూర భారముతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని స్థానికంగా ఉన్న మిల్లుల్లో ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కలిసి విన్నవించేందుకు చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన రెడ్డి శాంతికి రైతులు కలిసి తమ పండించిన ధాన్యాన్ని స్థానికంగా ఉన్న మిల్లులలో కొనుగోలు జరిగేలా చూడాలని చెప్పే క్రమంలో స్థానికంగా ఉన్న నాయకులు, అధికారులు కలగజేసుకొని పై సమస్యను పరిష్కారం జరిగేలా చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. వేరే ప్రాంతాలలో ఉన్న మిల్లులకు తమ ధాన్యాన్ని తీసుకుని వెళ్లేటప్పుడు అక్కడ వారు వివిధ ఆంక్షలు విధిస్తున్నారని, పై సమస్యను తెలియజేసేందుకు స్థానిక తహసిల్దార్ వారి ద్వారా జిల్లా స్థాయి అధికారులలో ఒకరికి తెలియజేసినప్పటికీ ఆ అధికారి సక్రంగా స్పందించకపోవడంతో పాటు తిరిగి మాపై ఆగ్రహం వ్యక్తం చేస్తు దురుసుగా మాట్లాడుతూన్నారని ఇటువంటి పరిస్థితుల్లో తామేం చేయాలని స్థానిక తహసిల్దార్, ఎంపీపీ ప్రతినిధి, పిఎసిఎస్ అధ్యక్షుల వద్ద తమ గోడు రైతులు వినిపించుకున్నారు. ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రజాప్రతినిధులు అధికారులు రైతులను కోరుతూనే ఉన్నతాధికారు లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తహసిల్దార్ సరోజినీ, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, పీఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, తదితర ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హిరమండలం : మండలకేంద్ర మైన హిరమండలం పెద్ద కోరాడ ప్రేమ సాయి వృద్ధాశ్రమములోని ఆశ్రమవాసులు తో రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమం పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమవాసులకు పండ్లు దుప్పట్లు అందజేసి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం హిరమండలం ప్రభుత్వఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట వైస్సార్సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, సర్పంచ్ దేవుడల సుందరమ్మ పోలయ్య, కొండ రాగోలు ఎంపీటీసీ బెవర, గంగాధర్, సర్పంచ్‌లు. మూకళ్ల చిన్నయ్య, వంజరాపు చిరంజీవి, గొర్లె, సురేష్, గొర్లె తిరుపతి, నక్క అనంద్, జోగి చిన్న రావు, మాధవ రెడ్డి, తవుడు తదితరులు పాల్గొన్నారు,

ఇచ్ఛాపురంలో : ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆరోగ్యవంతంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు అనంతరం ఆలయం ఆవరణలో వైసీపీ శ్రేణులు కేక్ కట్‌చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బెలుపడ కూడదు నిర్వహించిన వైద్య శిబిరాన్ని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి పిరియా సాయిరాజ్ ప్రారంభించారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ వారి తరపున ట్యాబ్‌లను సాయిరాజ్ చేతుల మీదుగా అందజేశారు కాదా లక్ష్మీకాంతం మున్సిపల్ బాలికోనత పాఠశాల ఆవరణలో దివ్యాంగుల జాబ్‌మేళా ప్రారంభోత్సవాన్ని జరిపారు పాత బస్టాండ్ కూడలిలో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకాన్ని జరిపి పూలమాలతో అలంకరించి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం సుస్థిరంగా ఉండాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బోర పుష్ప, జడ్పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లాభాల స్వర్ణ మణ ,రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, సీడ్ ఏపీ చైర్మన్ శ్యాం ప్రసాద్, గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.రామారావు, కౌన్సిలర్లు తాడి ఆదిరెడ్డి, లక్ష్మి,మాజీ ఎంపీపీ కారంగి మోహన్ రావు, దక్కత నూకయ్య, పిలక సంతోష్, దక్కత లోకనాథం, నర్తు ప్రేమ్‌కుమార్, సయ్యద్ సుల్తానా, ప్రకాశ రావు పట్నాయక్, డి. సి.ఎం.ఎస్.చైర్ పర్సన్ సల్లా సుగుణ, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విజె విద్యాసంస్థలు ఆవరణలో...

కవిటిలో : ఎన్ఎస్ఎస్ డిగ్రీ కాలేజీ యూనిట్ 1,2 జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, హైస్కూల్ హెడ్‌మాస్టర్ బి.జగ్గారావు, భీమారావు, పిఓలు బాస్కరరావు, అర్ మహేష్, జి.జగన్నయకులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (384/2022) తరపున బుధవారం కవిటి, సోంపేట పరిసర ప్రాంతాలలో అనాధలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయకృష్ణ, పోల్లాయి అశోక్, కొల్లి వాసు,లోళ్ళ విజయ్, నిరంజన్, శ్రీనివాస్, హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు ధర్మా, కాళీ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు, సంతబొమ్మాళి సర్పంచ్, ఎంపిటిసిలు కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, దూబ లక్ష్మీ వేణుగోపాల్ రాజ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు, ఉపాధ్యాయులు రమణ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు కోట గోవిందరావు తనయుడు యువ నాయకుడుకోట జస్వంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం వద్ద భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చుతూ అక్కడినుండి పట్టణ శివారులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ నిర్వ హించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రజల పెన్నిధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపు కోవాలని ఆకాంక్షించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాల నూతన ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో అత్యధిక స్థానాలను వైసిపి పార్టీ కైవసం చేసుకుని మళ్లీ అధికారంలోకి రావ డం ఖాయమని జోష్యం చెప్పారు. అనంతరం వైసీపీ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు కోట శివ, ఊడికల రాజుబాబు, అన్నం నాయుడు, బుడుమూరు మన్మధరావు, సువ్వారి నర్సింగరావు, పేదాడ అప్పన్న, మొదలవలస రామారావు, బొడ్డేపల్లి మోహన్‌రావు, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళిలో : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించాలని చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి అన్నారు. ఆయన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీపుర్లపాడు సచివాలయంలో అదికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఊడికలపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాల ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ కొన్న ఖాళీస్థలంలో ఒకటి లేదా రెండు చెట్టును నాటి అది పెద్దదయ్యేంతవరకు నీరు పోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నెయ్యిల సురేష్, పంచాయతీ కార్యదర్శి వానపల్లి రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జలుమూరులో : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య నేతృత్వంలో జలుమూరు మండలం కొమనాపల్లి గ్రామంలో ఘనంగా జన్మదిన వేడుకలు చేపట్టారు. ముందుగా చల్లవానిపేట జంక్షన్ నుంచి కోమాసపల్లి వైఎస్సార్ జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జంక్షన్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చివరిగా ఆ ప్రాంతంలో పలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని దేపట్టారు. ముందుగా జలుమూరు మండలంలో నిర్వహించడం ఎంతో ఆనందాయికమని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వాన గోపి, ఎం.శ్యామలరావు, తంగి మురళీకృష్ణ, అధార సీఏఎస్ అధ్యక్షుడు పన్నాన ముసలినాయుడు, ఆ పార్టీ నేతలు బుక్క లక్ష్మణరావు, పొన్నాడ విజయ్ కుమార్, తమన్నాగారి సతీష్ కర్మోలు ప్రసాదరావు, వాన నాగేశ్వరరావు, పైడి విక్రరావు, వాన రాజు తదితరులు ఉన్నారు.

పొందూరులో : మండల కేంద్రం పొందూరు మహారాజ మార్కెట్ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వైసీపీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జడ్పిటిసి సభ్యులు లోలుగు కాంతారావుల సౌజన్యంతో భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు అందించారు. జగన్మో హన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి వేద పండితుల మంత్రో చ్ఛారణల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అలాగే మండలం విఆర్ గూడెంలో రాష్ట్ర వైఎస్ఆర్సివి సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ సౌజన్యంతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది కార్యకర్తలు మోటార్ సైకిల్ కు త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసి, హెూరెత్తిన నినాదాలు మధ్య ఆముదాలవలస వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా విఆర్ గూడెంలో మాజీ ఎంపీపీ సువార దివ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌తో పాటు పలు మండల వైసీపీ నేతలు వేడుకగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలో కింతలి, కనిమెట్ట, తో లాపి, దల్లవలస,రాపాక, కొంచాడ, లేదాం, ధర్మపురం పిల్లల వలస తానేము, దల్లిపేట, బాణాము, మల్కాము,తండాము వంటి పలు గ్రామపంచాయతీలలో వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగానూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి ప్రముఖ వ్యాపారవేత్త గుడ్ల మోహన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, మేజర పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, ఉప సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, ఏ ఏం సి వైస్ చైర్మన్ జర జాపు వెంకటరావు, జాడ అప్పలనాయుడు,ఖిల్లాన సూర్యారావు,తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం టెక్కలిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ వైయస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ టెక్కలి నియోజకవర్గ వైఎస్ఆ ర్సిపి శాసనసభ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్ర లో చారిత్రాత్మకమైన పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వేనోళ్ళ కీర్తించబడుతు న్నాడని అన్నారు. మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రత్యేక లక్ష్యంగా భావిస్తూ, పరిపాలనలో విప్లవాత్మక మార్పులతో సరికొత్త సంస్కరణలతో, పారదర్శకతకు పెద్దపీట వేసిన జగన్మోహ న్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులాలకు, మతాలకు, అతీతంగా పాలన అందిస్తూ, ఒక కొత్త వరవడిని సృష్టించారని, భారత దేశ రాజకీయాలలో జగనిజాన్ని స్థాపించారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం భావితరాల కోసం మళ్లీ మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసి ఉంటుందని పిలుపునిచ్చారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పేదవాడి కోసం సంక్షేమ పథకాలు అమలుచేసి అందరి గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని, ఆయన ఆశయాలు పునికిపుచ్చుకొని వైయస్సార్ అడుగుజాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద వాడికి అర్హతే ప్రామాణికంగా సంక్షేమం గడపగడపకు అందిస్తున్నారని, సంక్షేమ రాజ్యాన్ని అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగే లా అందరం పనిచేయాలని పార్టీ శ్రేణుల కు పిలుపునిచ్చారు. అనంతరం రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సీనియర్ నాయకులు చింతాడ గణపతి రక్తదానం చేసి శిబిరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బూర్జలో : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అఖిలాంధ్ర ప్రజానీకం మనస్సులు గెలిచి సంక్షేమ నేతగా గుర్తింపు పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని, చిరంజీవిగా వర్ధిల్లాలని ఆమదాలవలస నియోజకవర్గం వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్ ఆకాంక్షించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంమైన ఆమదాలవలస జగనన్న ప్రజాసేవా కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సైకత శిల్పాన్ని ఏర్పాటుచేసి నియోజకవర్గ ప్రజలను ఆకర్షణించి, ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నియోజక వర్గంలోని నాలుగు మండలాల పార్టీ నాయకుల సమక్షంలో రవికుమార్ కేక్ కట్ చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపి సంక్షేమ నేతగా ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్న ముఖ్యమంత్రిని పేదల పెన్నిధిగా భావిస్తూ హ్యాపీ బర్త్‌డే సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన ప్రభంజనం నడుస్తుందని పేర్కొన్నారు. అవినీతి నిర్మూలన, పేదరికాన్ని పారదోలుతా మంటూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజున మాట ఇచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి మడమ తిప్పకుండా, అన్ని వర్గాల ప్రజానీకానికి సమన్యాయం, సామాజిక న్యాయం చేస్తూ పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదరికాన్ని తొలగించేలా అనేక సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా ఇంటి దగ్గరకే చేర్చి సంక్షేమ నేతగా గుర్తింపు పొందారని అన్నారు. ముఖ్యమంత్రి నేరుగా బటన్ నొక్కితే లబ్ధిదారుల ఖాతాల్లోకి ఇవాళ నగదు జమ అవుతోందని గుర్తు చేశారు. మధ్యలో దళారులు, రాజకీయాలకు తావు లేవన్నారు.రాష్ట్రంలో సంతృప్తికరమైన పరిపాలన కొనసాగుతోందన్నారు. మూడురాజధానులకు మద్దతుగా విశాఖపట్నం రాజధాని వలన ఉత్తరాంధ్రులకు కలిగే ప్రయోజనంపై గడప గడపకూ అవగాహన కార్యాక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లుతన్నప్పుడు మళ్లీ జగనన్ననే ప్రజలు కోరుకుంటున్నారని, తిరిగి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి కాకతప్పదని ప్రతి గడపలో వినిపిస్తున్న నినాదం అని తెలియజేశారు.ఈ వేడుకలో నియోజకవర్గంలో గల నాలుగు మండలాల వైసీపీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎచ్చెర్లలో : డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ యూనివర్సిటీలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన శిబిరంలో 76 మంది రక్త దానం చేశారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ వర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య , అడిషనల్ డిఎంహెచ్ఎంఓ డాక్టర్ జి అనురాధ, ప్రొఫెసర్ పీలా సుజాత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం అనురాధ, బిసిడిఈ నోడల్ అధికారి డాక్టర్ కే తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రయాణికుల విశ్రాంతి భవనం

విశాలాంధ్ర-జలుమూరు : మండల కేంద్రా నికి వివిధ పనులపై వచ్చి వెళ్లే ప్రయాణికుల కోసం నిర్మించిన విశ్రాంతి భవనం శిథిలావస్థకు చేరుకుంది. శ్రీముఖలింగంలో వెళ్లే ప్రధాన రహదారి పక్కన జలుమూరు మండల కేంద్రంలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన విశ్రాంతి భవనం శిథిలం కావడంతో పశువుల నిలయంగా మిగిలిపోయింది. అధికారులు పాలకులు స్పందించి విశ్రాంతి భవనంకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేడు పాణిగ్రాహి 53వ వర్ధంతి సభ

విశాలాంధ్ర-పలాస: శ్రీకాకుళం సాయుధ పోరులో కత్తిని కళని ఏకం చేసి కథన రంగంలో దూకిన విప్లవ సాహసికుడు ప్రజాకవి కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి 53వ వర్ధంతి బొడ్డపాడులో ఈనెల 22వ తేదీన జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు, కామ్రేడ్ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.